# సర్‌ప్రైజ్

కస్తూరి వేణుగోపాల్





'నీతూ నీతూ " అంటూ రేసు గుర్రంలా నరానరి వంటింట్లోకి దూసుకొచ్చేడు నిరంజనం అతని కళ్ళు మెరుస్తున్నాయి ఆనందంతో

"అబ్బ ఏమిటండీ మీ పరుగులు? ఇవతల నూనె మరుగుతోంది " (బాణలి, బగోణి) 'బాండీ' లో కాగిన గుమ్మడి వడియాల్ని తీసి గిన్నెలో వేస్తూ చిరుకోపంతో అంది సునీత.

"ఇద్దరం కలిసి తీరిగ్గా వంటచేద్దాం గానీ, నేనో శుభవార్త తెచ్చాను ముందదేవిటో చెప్పుకో చూద్దాం! " సిలిండర్ని 'ఆఫ్' చేస్తూ అన్నాడు నిరంజనం.

అదేదో తేలేదాకా తనపని తెమలద నేది సునీత అనుభవ సారం అందుకే 'ఏంతెచ్చి ఉంటారా? ' అన్న ఆలోచనతో భర్తకేసి చూసింది చేతులురెండూ ఖాళీగా వేలడుతున్నై కనకా, ఏ చీరో, నారో తేలేదన్నది స్పష్టం ఫస్టు తారీకు గనక 'జీతం' రావటమో సినిమా టిక్కెట్లు తేవటమో మామూలువిషయం.

ప్రమోషనా? ఊహూఁ! అలాంటి సూచల్నిప్పుడప్పుడేలేవని ఓసారి ఆయనే చెప్పేరు సునీతతో

"ఇంకేమైఉంటుంది చెప్మా!? ఆఁ! గుర్తుకొచ్చింది "ప్రమోషన్!!". "రాజమండ్రి"కి ట్రాన్స్ఫరు చేయించుకుంటే, ఎంచక్కా అమ్మా, నాన్నల దగ్గరుండొచ్చు"నని సంవత్సరం నుంచీ నువ్వింతకి 'ఫెయిల'యావన్నమాట! "

"అయితే అయ్యాన్లేండి" పేనయేం వుద్ధరించేదుందీ? అదేదో చెప్పండిబాబూ త్వరగా, నా కవతల చాలా పనుంది " మళ్ళీ స్టవ్ వెలిగించబోయింద

"చెప్తానుండుమరి! ముందోస్ట్రాంగ్ కాఫీ పట్రా. "గర్వంగా కళ్ళు పైకెగరేసేడు కాలుమీద కాలేసుకూచుని

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్లలో ప్రథమ బహుమతిపొందిన కార్టూన్లు




పోరుతోంది బహుశా అదే అయివుంటుందనుకుంది అడిగేసింది కూడాను

విని, పెద్దగా నవ్వేసేడు నిరంజనం

"అప్పుడెప్పుడో తమాషాకేదో అంటే, 'ఇల్లరికం' తరలించుకెళ్దామనా నీ 'ప్లాను'!? ఆ పప్పులేం ఉడకవుగానీ, 'హె, హె' అంటూ కాలరెగరేసేడు. 'అర్ధ'రేసేడు ఎలాగో పెళ్ళైన పదేళ్ళకి.

"అదేదో చెబితేనే కాఫీ "ముద్దుగా మొండికేసింది బుంగమూతిపెట్టి మళ్ళీ సునీతే గెల్చింది

"అయితే విను! వచ్చే నెల్నించీ.

ఏమిటి?..." ప్రశ్నించేడు ఉడికించేందుకు.

"వచ్చే నెల్నించీ...." రిపీట్ చేసింది సునీత....

"మాకు....ఏవిటీ...."

"ఆ, మహారాజా 'మీరే', చెప్పండి!"

"ఇరవయ్యైయిదు రూపాయలు డి.ఏ (కరువు బత్తెము) పెరిగింది తెలుసా?... హ హ హా...." మరింత గర్వంగా మీసం మెలేసేడు నిరంజనం. భర్త చెప్పిందంతావిని,

"ఓస్........ఇదా మీరుతెచ్చిన శుభ వార్త!?........అంతకంటే మంచి వార్త నేను చెప్తా వినండి...." గొంతు సవరించుకుని మొదలెట్టింది సునీత.

"ఉదయం....'బాబాయి'గారొచ్చేరు" అంతే!....నిరంజనం గుండెలో 'బాంబు' పేలింది. "రాడు మరీ!....ఆరోజు 'ఫస్టు' తారీకని తను మర్చేపోయినా, ఆయనెందుకు మరచిపోతాడు?!...."

సదరు బాబాయి వాళ్ళింటి ఓనరు. మూడో మనిషొస్తే, మెసిలేచోటు చావదు గానీ, వెధవ మూడ్రూములకీ మూడొందలు అద్దె. అదికాక కరెంటూ, వాటరు బిల్లులు నిరంజనమే భరించాలి. ఆఫీసుకు దగ్గరని....నిరంజనం పాకులాట. ఇంకా 'అద్దె' పెంచాలని ఓనరు యోచన.... సూచనప్రాయంగా రెణ్ణెల్లనించే వస్తోంది కర్ణాకర్ణిగా. అందుకే బాబాయొచ్చాడని భార్యచెప్పగానే, 'యముడుగా రొచ్చా' రన్నట్టు వినపడి ఝడుసుకున్నాడు.

"ఆ. ఏవన్నాడూ?....అద్దె యిచ్చి పంపేశావా?....లేదా?...."అనుమానంగా అడిగేడు.

"ఏవన్నాడా?....అదేమరి 'శుభవార్త' ...." నవ్వుతూ ఉడికించింది భర్తని సునీత.

"ఔను!.... ఏవన్నాడనే అడుగుతున్నా....అదేదో తొందరగా చెప్పేడు" ఆ నవ్వెన్సుకి తను తట్టుకోగలనా? అన్న 'భయం' నిరంజనాన్ని పెడబొబ్బ పెట్టించింది.

"ఏ మన్నాడా?... వచ్చే నెల్నించీ మీకు డి. ఏ. పెరుగు తోందని పేపర్లో చదివి సంతోషించేట్ట...."ఇంకేదో చెప్ప బోతుండగా పనిమనిషొచ్చి పాలపేకెట్ ఇచ్చెళ్ళింది.... "సంతోషించాడూ?.... ఏడవ లేక పోయేడు!...." కసిగా పళ్ళు నూరుకున్నాడు నిరంజనం.

"అందుకనీ." ....మళ్ళీ చెప్పటం మొదలెట్టింది సునీత.

"ఆఁ....అందుకని-...." ఆత్రుత నణుచుకున్న కొద్దీ, గుండె వేగంగా కొట్టుకో సాగింది నిరంజనానికి.

"ఈనెలనుంచీ అద్దె నలభై రూపాయలు ఎక్కువ చేస్తున్నాట్ట.... ఇష్టం వుంటే వుండండి, లేకుంటే ఖాళీచేయమని చెప్పి డబ్బు తీసుకెళ్ళేరు...."చావు కబురు చల్లగా చెప్పినట్టు చెప్పింది సునీత. ఇంకా ఏదో చెబుతూనే వుంది... కానీ నిరంజనాని కవేమీ వినపట్టం లేదు.

అప్పటిదాకా వెయ్యి కేండిల్ బల్బులా వెలిగి పోతున్న నిరంజనం మొఖం, కాలి పోయిన బల్బులా నల్లబడింది.

"సరే, కానిని కాఫీ తగలడు...." విసుక్కున్నాడు నిరంజనం భార్యమీద.

"గ్యాస్ అయి పోయిందండీ...." అంది ఏడుపు ముఖంతో సునీత చెప్పలేక చెబుతున్నట్లు. పరిస్థితి అంత సీరియస్ అవుతుందని ఆమె వూహించలేదు. భార్య ముఖంలోకి చూసి- ఏమన్లేక, తనని తనే తిట్టుకుంటూ విసురుగా బైటికెళ్ళి పోయేడు నిరంజనం. ★